


(గత సంచిక తరువాయి)

"మావాడికి పదిహేనువేలు కట్నం ఇస్తే తప్ప ఏ సంబంధమూ ఖాయ పరచను!" ఖచ్చితంగా చెప్పేశాడు విశ్వేశ్వరయ్య.

"పదిహేను వేలా ?" ముక్కుమీద వేలుంచుకున్నాడు శీనయ్య. "నీ కొడుకు చదివింది బి.ఎ. నే కదా! చేస్తున్నది రెవిన్యూ ఆఫీసులో ఎల్.డి.సి. నే కదా? నువ్వూ, నీ తాతలూ సంపాదించిపెట్టిన ఆస్తి ఏం లేదు కదా? నీ కొడుకు పదిహేనువేలు విలువ చేస్తాడా నీ ఆశ కాకపోతే?" ఒళ్ళు మండిపోయి అన్నాడు శీనయ్య. బావ వరుసే కాబట్టి వెనుకా ముందు ఆడాల్సిందేం కనిపించలేదాయనకి.

"ఎమ్మేలు అటెండరు పోస్టులకి ఎగబడుతున్న కాలమిది! ఇంజనీర్లు, డాక్టర్లు ఉద్యోగాలు లేక గోళ్ళు గిల్లుకొంటున్నారు. నా కొడుకు చేసేది ఎల్.డి.సి. అయినా పర్మనెంట్ జాబ్. తాసీల్దారువరకు ప్రమోట్ అవుతాడు. రెండుచేతులా సంపాదిస్తాడయ్యా! ఈ

లెఖ్ఖన పదిహేనువేలు తక్కువే. ఏమిచ్చినా కట్నం ఇచ్చేది ఒక్కసారే కదా! మళ్ళీ మళ్ళీ ఇవ్వరు కదా?"

"ఎందుకూ? పెళ్ళయిన ప్రతిదానికీ నీ కొడుకుచేత అకులిప్పిస్తూ పో. కట్నం కావలసినన్నిసార్లు కొట్టొచ్చు!"

"ఇంతకూ నీ కడుపుమంట ఏమిటి?" విశ్వేశ్వరయ్య చుర చుర చూశాడు."

"మా సుజాతను మీ పురుషోత్తం చేసుకోడానికి ఇష్టపడ్డాడు. చేసుకొంటానని మాట కూడా ఇచ్చాడు."

"ఈ కాలంలో ఆడపిల్ల తలిదండ్రులు తెలివి మీరిపోయారనడానికి ఇదొక నిదర్శనం! కాస్త కంటికి నదురుగా కనిపించిన పిల్లాడికి పిల్లను ఎరగా వేసి వాడిని వల్లోకి లాక్కోవడం, కానీ కట్నంలేకుండా పిల్ల పెళ్ళి దాటించడం!"

"అలాగా?" నువ్వదే పనిచేస్తున్నావా బావా?"

"నాకేం అంత ఖర్మపట్టలేదు. పురుషోత్తానికి వచ్చిన కట్నం తీసి స్వప్న పెళ్ళి జరిపిస్తాను మహరాజులా!"

"ఒకిల్లు కూల్చి ఒకిల్లు కట్టడమన్న మాట!"

"నీకూ ఓ ఇంజనీరు కొడుకున్నాడు కదా? ఏ ఇల్లూ కూల్చకుండానే పెళ్ళి చేస్తావా?"

"ఛత్! నేను నీలాగా పిల్ల పెళ్ళి పేరు చెప్పి కట్నం తీసుకోవడాన్ని సమర్థించుకోను. నా పిల్లకు పెళ్ళికాకపోయినా సరే. నేను మా మాధవ్‌కి కట్నం తీసుకోను."

"ఇప్పు డలాగే అంటావు!"

"ఎప్పుడూ ఇదే మాట అంటాను. కావాలంటే మీ స్వప్నని మాకివ్వు. కానీ కట్నం లేకుండా మా మాధవ్‌కి చేసుకోక పోతే చూడు!"

"నోరు జారానని పశ్చాత్తాపపడవు కదా?"

"నేను మొదటినుండీ ఒక ఆదర్శానికి కట్టుబడి నడుచుకొనేవాడిని" శీనయ్య దర్పంగా అన్నాడు.

"ఎదురు వియ్యం అంత మంచిది కాదంటారు. అయినా ఎవరి నుదుటి రాతలు వాళ్ళవే. మా స్వప్నని మీ మాధవ్‌కి చేసుకొనే పక్షంలో మీ సుజాతను మా పురుషోత్తానికి చేసుకొంటాను."

తథాస్తు అన్నారేమో దేవతలు, రెండు పెళ్ళిళ్ళు పదిహేనురోజుల్లో తిరుపతికొండమీద జరిగిపోయాయి!

## 5

"మాధవ్! రే, మాధవ్!"

ఇళ్ళకోసం గాలిస్తూ తిరుగుతున్న మాధవ్‌ని వెనుకనుండి పరిచిత కంఠం పిలిచింది. వెనుదిరిగాడు. స్వరూప్! బి.ఇ.లో తన క్లాస్‌మేట్. ప్రాణస్నేహితుల్లో చెప్పుకోదగినవాడు!

గబగబా అంగలు వేస్తూ స్వరూప్‌ని

సమీపించాడు మాధవ్. "నువ్విక్కడే ఉంటున్నావా?"

"ఊఁ. ఎక్కడ పనిచేస్తున్నావురా?"

మాధవ్ చెప్పాడు. "నువ్వు ఏ ఆఫీసులో పనిచేస్తున్నావు?"

"ప్రస్తుతం సెలవులో ఉన్నాను. ఇక్కడికే ట్రాన్స్‌ఫర్‌కి ట్రై చేస్తున్నాను. ఒకటి రెండు వారాల్లో ఆర్డర్స్ రావచ్చును. పదరా, ఇంటికి వెళ్ళి మాట్లాడుకొందాం!"

"ఇంట్లో నువ్వొక్కడివే వుంటున్నావా?"

"నాన్నగారు సాగర్‌లోనే పనిచేస్తున్నారు. క్రింది పోర్షన్ అద్దెకిచ్చేశాం. పై పోర్షన్‌లో నేనున్నాను."

స్కూటర్ మీద ఇద్దరూ స్వరూప్ ఇంటికి వచ్చారు.

"ఊఁ. ఇక చెప్పరా కబుర్లు! ఇక్కడెక్కడికి వచ్చావు?"

"అద్దెకు ఇల్లు కావాలిరా! మూఢమి వెళ్ళాక మా శ్రీమతిని తీసుకువస్తున్నాను."

"వెడ్డింగ్ కార్డు ఇవ్వకుండానే పెళ్ళి చేసేసుకొన్నావా?"

"పెళ్ళి అనుకోకుండా తొందరగా జరిగిపోయింది. చాలామందికి వెడ్డింగ్ కార్డు అందనేలేదు!"

"ఏ ఊరు పిల్ల?"

"మా ఊరే. మాకు కావలసినవాళ్ళే. మా చెల్లెల్ని వాళ్ళన్నయ్యకిచ్చి ఆమెను నేను చేసుకొన్నాను."

"ఏమైనా లౌ...."

"అలాంటిదేం లేదు. మా నాన్నగారు ముహూర్తం పెట్టి టెలిగ్రాం ఇచ్చారు నాకు."

"పిల్లను చూడకుండానే పుస్తె కట్టేశావన్నమాట!"

"మా ఊరే కదా! ఆ అమ్మాయిని చిన్నప్పటినుండీ చూస్తూనే ఉన్నాననుకో, కాని, ఆ అమ్మాయే నా భార్య అవుతుందనుకోలేదు."

నౌకర్ని పంపించి టీ తెప్పించాడు స్వరూప్. మాధవ్‌కి ఇచ్చి తనూ తీసుకొన్నాడు.

"నీ ఎరికలో ఏవైనా ఇళ్ళుంటే చెప్పరా!"

"ఒక పని చెయ్యి."

"ఏమిటి?"

"ఈ పై పోర్షన్ ఐదు గదులది! నేను రెండుగదులలో సర్దుకోగలను. మిగతా మూడుగదుల్లో మీరుండవచ్చు కదా?"

"అయితే రెంటు తీసుకోవాలి."

"ఊహుఁ. స్నేహితుడవని ఇస్తున్నాను. ఈ పోర్షన్ మాకోసం అట్టే పెట్టుకోవడం అలవాటు. అమ్మావాళ్ళు ఎప్పుడైనా వస్తే దిగుతారు."

"ఎంత స్నేహితుడివైనా ఊరికే నీ

యింట్లో ఉండాలంటే నావల్ల కాదు. అయితే నువ్వొక పనిచెయ్యి!"

"ఏమిటి ?"

నువ్వు హోటల్ నుండి టీలు టిఫిన్లు, ఏవీ తెప్పించుకోకూడదు! మా దగ్గరే భోజనం చేయాలి!"

"మీ ఆవిడ వంట బాగా చేస్తుందా?" నవ్వుతూ అడిగాడు.

"ఏదీ? ఆవిడ వంట చూసే అవకాశ మెక్కడ ? పెళ్ళవుతూనే జ్వరంతో పడింది. శోషనం వాయిదా పడింది. అంతలో మూర్ఛమి రాక్షసిలా వచ్చేసింది!"

"ఓ!"

ఆరోజు మాధవ్‌ని వదిలిపెట్టలేదు స్వరూప్. తనతో ఉంచేసుకున్నాడు. హోటల్లో భోజనంచేసి సినిమా చూసి వచ్చారు. అర్ధరాత్రివరకూ కబుర్లు చెప్పుకొన్నారు

"నీలో ఏదో మార్పు కనిపిస్తోందిరా, స్వరూప్!" అన్నాడు మాధవ్.

"ఏం మార్పు ?"

"ఇదివరకులా ఉత్సాహం గంతులు వేయడంలేదు నీ ముఖంలో. ఉండి ఉండి పరధ్యానంలో మునిగిపోతున్నావు! నీ మనసు నీది కానట్టుగా, అది మరొకరిదై నట్టుగా...."

విషాదంగా మూలిగాడు స్వరూప్. అది మరొకరిది కావడమూ జరిగింది. ఆ విధి చేత నిర్దాక్షిణ్యంగా నలిపి వేయడమూ జరిగింది!"

"ఇలాంటిదేదో జరిగిఉంటుందని నీ ముఖం చూసి అనుకొన్నాను. ఇలా ఎలా జరిగింది, స్వరూప్ ?" బాధ తొణికే స్వరంతో ప్రశ్నించాడు.

"మా మనసులు కలిశాయిగాని, కులాలు కలవలేదు. మేం పెళ్ళిచేసు కోవడమే జరిగినా వాళ్ళ నాన్న దూలా నికి ఉరేసుకు చస్తానన్నాడట. వాళ్ళ అమ్మ బావిలో దూకి చస్తానందట. పిచ్చిది! బెదిరిపోయింది!"

"నువ్వు ధైర్యం ఇవ్వలేక పోయావా ? అయినా ఈ కాలంలో కులంకోసం దూలానికి ఉరేసుకు చచ్చే వాళ్ళున్నారా ?"

"ఉన్నారనడానికి నా ప్రేమకథ సాక్ష్యం!"

"ఇంతకీ నీ కథానాయకి ఎక్కడ ? ఈ సిటీలోనేనా ?"

స్వరూప్ చెప్పాడు.

మాధవ్ కనుబొమలు ముడిచి, "మా ఊళ్ళోనా ? టీచరా ? పేరేమిటి ?" అని అడిగాడు.

"స్వప్న "

సూటిగా ముఖానికి గురిచూసి బాంబు విసిరినట్టుగా అయింది. స్వప్న, టీచరు! స్వరూప్ ప్రేయసి! తన భార్య!

కులాలు కలియని కారణంగా విడి పోయిన ప్రేమజంట!

స్వరూప్ ఆవలించి, "ఇక నిద్ర పోరా!పన్నెండు దాటినట్టుంది" అన్నాడు,

ద్రనిపోవడానికి తనూ ఒత్తిగిలి పడుకొంటూ.

స్వరూప్ కొద్దిసేపటిలో నిద్ర పోయాడుగాని మాధవ్‌కి నిద్రపట్టలేదు.

"ఫలానా రోజు నీ పెళ్ళికి ముహూర్తం ఖాయపరిచాం. సెలవుపెట్టి వెంటనే బయల్దేరి రా" అంటూ తండ్రి టెలిగ్రాం ఇచ్చినప్పటినుండి జరిగిన సంఘటనలు అతడి మనఃఫలకంమీద సినిమా రీల్‌లా కదలసాగాయి.

తండ్రి టెలిగ్రాం మాధవ్‌ని స్థాణువులా చేసింది. పిల్లను తను చూడకుండా, పిల్లను తను మెచ్చకుండానే తన పెళ్ళికి ముహూర్తం పెట్టించేసాడా నాన్న?

కాబోయే భార్యమీద తనకు కొన్ని ఆశలున్నాయి. ఉద్యోగం చేయక పోయినా కాస్త చదువుకొన్నదీ, సంస్కారవతీ కావాలి. గొప్ప సౌందర్యరాశి కానక్కరలేదుగాని తన పర్సనాలిటీకి అందానికి సరిజోడయినదీ అయితే చాలు! బొత్తిగా పతివ్రతా శిరోమణీ అవక్కరలేదుగాని తన నర్థం చేసుకొని తన జీవితంలో పాలూ నీళ్ళలా కలిసిపోయేది అవ్వాలి.

కలత మనసుతోటే మాధవ్ ఇంటికి చేరాడు. పిల్ల వివరాలు తెలిశాకగాని అతడి గుండెలమీద బరువు దిగలేదు. స్వప్న తను చిన్నప్పటినుండి ఎరిగిన పిల్లే. తన ఊహల్లో సరిపోయే వధువు ఆమె. తండ్రిని మనసులో ప్రశంసించి కృతజ్ఞత చెప్పుకొన్నాడు.

పెళ్ళిలో స్వప్న ముభావత కొంచెం బాధ కలిగించినా అది పెళ్ళికూతురికి సహజంగా కలిగే సిగ్గుగా సరిపెట్టుకున్నాడు.

శాస్త్రిగారిచేత శోభనానికి ముహూర్తం తనవాళ్ళు పెట్టిస్తున్నారు.

స్వప్నకి రాత్రినుండి జ్వరంగా ఉందని, ఈరోజు నోట్లో మంచినీళ్ళు కూడా పోయకుండా పడుకొందన్న కబురు మోసుకువచ్చాడు విశ్వేశ్వరయ్య.

ఆ మాట విన్నాక ఒక్క క్షణం కూడా ఆగలేకపోయాడు మాధవ్. స్వప్నని చూడడంకోసం బయల్దేరాడు.

ఒక్కరోజు జ్వరానికే స్వప్న బట్ట పేలికలా పడింది. జ్వరపు వేడికి ముఖం ఎర్రగా కందిపోయింది.

"స్వప్నా!" పక్కన ఎవరూ లేకుండా చూసి మాధవ్ స్వప్న బుగ్గలు నిమిరాడు.

"ఉఁ" స్వప్న మూలిగింది.

"నేను, స్వప్నా! మాధవ్‌ని. ఎలా ఉంది?" నిన్న మొన్నటివాకా స్వప్న స్వప్నే! ఆ తాళి కట్టడంతోనే ఇంత మమకారం ఎక్కడినుండి వచ్చేసింది? ఈమె నాది. నా భార్య అనుకోవడంలో ఎంత మమకారం పెనవేస్తోంది మనసును?

"అబ్బా! తలనొప్పి!" కళ్ళు తెరవకుండానే నీరసంగానే చెప్పింది.

మాధవ్ పక్కనే ఉన్న విక్స్ తీసి కణతలకి రాశాడు. కాస్సేపు తలపట్టాడు.

కమలమ్మ అల్లుడి కోసం టీ తీసుకు వచ్చింది.

మూడు రోజుల వరకు స్వప్నకి ఆ జ్వరం వదలనే లేదు. నాలుగో రోజు కాస్త లేచి కూర్చుంది. మాధమి రావడంతో శోభనం వాయిదా పడింది.

"వచ్చేనెల ఇరవై ఒకటికి ముహూర్తం కుదిరింది. ఇల్లా తీసుకు రా! స్వప్నని వెంట తీసికెళ్ళొచ్చు! ఆమెకి కూడా అక్కడికే ట్రాన్స్‌ఫర్‌కి ట్రై చేద్దాం! ఇద్దరూ ఒకే చోట ఉండొచ్చు," అని చెప్పాడు శీనయ్య.

ప్రయాణానికి సిద్ధమై బయల్దేరే ముందు స్వప్నతో చెప్పడానికి మామ గారింటికి వచ్చాడు మాధవ్.

స్వప్నని స్నానంచేయించి, అట్టలు కట్టిన జుట్టు దువ్వుతోంది వాళ్ళమ్మ. మూడు రోజుల జ్వరానికే ఎన్నో రోజులుగా కాయిలా పడ్డదానిలా నీరసించిన స్వప్నను ఆప్యాయంగా చూశాడు మాధవ్.

కమలమ్మ అల్లుడు రావడం చూసి దువ్వడం మధ్యలోనే ఆపి స్వప్నని ఒక్కదాన్ని గదిలో వదలి వెళ్ళింది.

"కూర్చోండి!" స్వప్న కుర్చీ జరిపింది.

"ఎక్కువ టైం లేదు నేను వెడుతున్నాను. వచ్చేనెల వస్తాను. నువ్వు



లీవ్ పెట్టి నాతో రావడానికి సిద్ధంగా ఉండాలి! ఈ లోగా నీకు ట్రాన్స్‌ఫర్ వస్తే సరే. దీనికోసం నాన్నగారు గట్టిగానే ప్రైశ్రీచేస్తున్నారనుకో!"

తల చిక్కు నెమ్మదిగా తీసుకొంటూ మౌనంగా ఉంది స్వప్న.

"వెళ్ళాక ఉత్తరం వ్రాస్తాను. జవాబు రాస్తావుకదూ?"

స్వప్న తలూపింది.

"మాట్లాడితే నోటి ముత్యాలు రాలుతాయా?"

"ఏం మాట్లాడను?" స్వప్న బలవంతంగా నవ్వింది.

"పుట్టిన పాపాయికి ఏడుపు నేర్ప మన్నట్టుగా ఉంది!" జోక్ చేశాడు. "పంతులమ్మవి! పాఠాలు నువ్వు నేర్పాలి గాని...."

చాపమీద తల బాగా వంచేసి కూర్చొన్న స్వప్ననుండి సమాధానం రాలేదు. వేళ్ళతో జుట్టు కొనల్లో పడిన చిక్కులు విడదీసే ప్రయత్నం చేస్తోంది.

మామగారూ, బావమరిదీ రావడంతో మాధవ్‌కి స్వప్నతో ఏకాంతంగా మాట్లాడే అవకాశం తప్పిపోయింది.

మాధవ్ సిటీలో ఇల్లు తీసుకోవడం గురించి, స్వప్న ట్రాన్స్‌ఫర్ గురించి మాట్లాడారు. మాధవ్‌కి పై కావడంతో లేచాడు.

వచ్చాక సుదీర్ఘమైన లేఖ వ్రాసాడు స్వప్నకి, తన ప్రేమ నంతటినీ అక్షరాల్లో పొదిగి! తనలో పొంగి పొరలిన భావా వేశానికి స్వప్న నుండి వచ్చిన జవాబు రెండు వాక్యాలు!

"నేను క్షేమం. కాస్త ఆలస్యమైనా ఇల్లు కాస్త మంచిదే తీసుకోండి. అంత వరకు నాకు ట్రాన్స్‌ఫర్ వస్తే సరే. కాకపోయినా సెలవు పెట్టగలను - స్వప్న."

తనకు కలిగిన ఊహలు స్వప్నకి కలుగనందుకు కొంచెం విచారం కలిగినా అదంతా స్త్రీ సహజమైన సిగ్గుగా సరిపుచ్చుకోడానికి ప్రయత్నించాడు.

స్వప్న ముభావతకు అర్థం ఇప్పుడు తెలుస్తోంది!

పెళ్ళికి పూర్వమే మనసు మరొకరికి అర్పించి మూగబోయిన బొమ్మ స్వప్న!

ఆ బొమ్మతో కాపురం చేయడం తనకి సాధ్యమా?

## 6

"ప్రియమైన స్వప్నా!

నీ దగ్గరినుండి చాలా పెద్ద ఉత్తరం వస్తుందని ఎదురు చూశాను. అసలే నీ విరహంతో కాలిపోతున్న నాకు ముక్త సరిగా వ్రాసిన రెండు వాక్యాల ఉత్తరం మండే పెనంమీద రెండు చినుకుల్లా ఎండిపోయాయి; నీ ఉత్తరం బొత్తిగా ఇలా ఉంటుందని నేననుకోలేదు.

భార్య తన భర్తకు వ్రాసే తొలి ఉత్తరంలా ఉందా అది? చదువుకొన్న యువతివి! ఎంత చక్కగానైనా వ్రాయ

# మిరమిట్లు గొల్పే తెలుపు
# చూడగానే
# అందరి నోట ఒకే మాట...



ఇది తప్పక

**డెట్**

డిటర్జెంట్

బిళ్ల వుతుకే




Shilpi DM 35A/78 Tel

వచ్చునే! నీకు నచ్చిన సినిమా గురించి, నీకు నచ్చిన పుస్తకం గురించి వ్రాయాలంటే ఎన్నిలేవు?

ఈసారి ఇంతకంటే పెద్ద ఉత్తరం వ్రాయదలుచుకోలేదు. నాకసలు కోపం వచ్చింది. నా కోపం పోవాలంటే చక్కటి ప్రణయగీతం లాంటి ఉత్తరం వ్రాయాలి నువ్వు.

ఇల్లుకోసం చూస్తూనే ఉన్నాను. ఈ మూడమి వెళ్ళిపోయేలోగా ఏదో ఒక ఇల్లు ఖాయపరుచుకొని వస్తాను. ఇక ఇప్పటికి ఉంటాను - నీ మాధవ్."

ఉత్తరం చదువుకొని నీరసంగా బల్లమీద తల వాల్చింది స్వప్న.

ధర్మంపేరుతో తను మాధవ్‌ను మోసగించిందా?

మూగబోయిన హృదయవీణ తిరిగి అతడికోసం ప్రణయగీతం ఆలపించ గలదా? ఉత్తరం విషయంలోనే ఇంతగా గొడవపెట్టే మాధవ్ జీవితంలో తన ప్రవర్తనతో సరిపెట్టుకోగలడా! తను పెళ్ళిచేసుకొని పొరపాటు చేసిందేమో?

క్లాసంతా రణగొణ ధ్వనిగా తయారైనా స్వప్న తన లోకంలోనే ఉండిపోయింది.

పక్కగదిలో క్లాసు తీసుకొంటున్న మధుర ఈ గొడవకు లేచి వచ్చింది. "పిల్లలకి పాఠం చెప్పకపోయినా సైలెన్స్‌గా ఉంచలేవా?" విసుక్కొంది.

స్వప్న ఉలికిపాటుతో ఈ లోకంలో పడింది బల్లమీద గట్టిగా బాదుతూ "సైలెన్స్" అని గట్టిగా అరిచింది.

క్లాసు నిశ్శబ్దమైపోయింది.

ఇంటికి వచ్చేటప్పుడు మధురతో అంది స్వప్న. "నేను పెళ్ళి చేసుకోకుండా ఉండాల్సింది మధూ! ఎంత ప్రయత్నించినా స్వరూప్ ఊహల్ని నా నుండి దూరం చేయలేకపోతున్నాను!"

"బాగుంది! ఒకరికి ఇల్లాలివై అతడిని తలపోస్తూ ఉంటావా?"

"ఏం చేయను? నా వల్ల కావడం లేదు."

"అలా నిరాశపడితే మాధవ్ గతి ఏం కావాలి? నీ సంసారంలో అపశృతి కానివ్వకు స్వరూప్ స్మృతి!"

'స్వరూప్ ఎలాగా దూరమైపోయాడు తననుండి. అతడి స్మృతి కూడా తనకి మిగలకూడదా?' వేదన సుళ్ళు తిరిగింది గుండెలో.

ఇంటికి వచ్చాక సర్వ శక్తుల్నీ కూడదీసుకొని మాధవ్‌కి ఉత్తరం వ్రాయడానికి కూర్చుంది స్వప్న. భావాలు కంతలు పడిన బుట్టలోంచి పాముపిల్లల్లా జారిపోతూంటే ఒక్క వాక్యమూ రాయలేకపోయింది.

"ఊహుఁ. లాభంలేదు. మాధవ్‌ని తను ప్రేమించలేదు. అతడికి న్యాయఁ చేయలేదు." తలపట్టుకు కూర్చుంది స్వప్న. ఇలా జరిగితే ఎ-? భార్యాభర్తలకు కలవడంలేదని తెలిస్తే ఇటు






# నోటి దుర్వాసనను ఆపండి...
# కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
# దంతక్షయాన్ని ఎదుర్కోండి

ప్రతిసారి భోజనం చేసిన తర్వాత, కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకోండి కోల్గేట్, ప్రపంచమంతటా దంత వైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.

మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది అవి ముందు నోటి దుర్వాసన, ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు, దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.

కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పనిచేస్తుందంటే :




మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది

కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను బాక్టీరియాను తొలగిస్తుంది

ఫలితం. ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ

హాయినిగొల్పే, తాజా శ్వాసకోసం, పళ్ళను తెల్లగా రూపొందించేందుకు ప్రపంచంలో ఎక్కువ మంది, మరే ఇతర టూత్‌పేస్ట్ కన్న ఎక్కువగా కోల్గేట్‌నే కొంటూ ఉంటారు !




సంపూర్ణ దంత రక్షణకోసం కోల్గేట్ ట్రిగార్డ్ టూత్‌బ్రష్‌లను వాడండి అవి పళ్ళ ఎనామిల్‌ను కాపాడి పళ్ళపైవచ్చే ప్లేక్ బారినుండి రక్షించడంతోబాటు చిగుళ్ళకు రక్షణ సమకూరుస్తాయి మీ కుటుంబంలోని ప్రతివారికీ అనువుగా 8 రకాలలో దొరుకుతాయి

**ఒక్క దంతవైద్యులు మాత్రమే**
**దీనికన్న మేలైన దంతరక్షణ సమకూర్చగలరు.**

DC G 64 TL

పుట్టిల్లూ అటు అత్తిల్లూ నవ్వులపాలు కాదూ? ఇందుకోసమేనా తను స్వరూప్‌ను దూరంచేసుకొంది.

స్వరూప్! నువ్వు నన్ను వదిలి పోయినా నీ ఊహలు నన్ను వదిలి పోవడంలేదు! వెంటాడే నీ ఊహల నుండి ఎలా తప్పించుకోను?

కలం కిందపడేసి తల పట్టుకుంది స్వప్న.

"అక్కా! బావొచ్చాడు!"

గతుక్కుమంది స్వప్న.

అవతల తండ్రి మాట్లాడడం విని పించింది. "ఇప్పుడేనా రావడం?"

"ఊఁ. స్వప్న ఉందా?"

ఇప్పుడెందుకు వచ్చాడు మాధవ్? మనసు పట్టలేక పరిగెత్తుకు వచ్చాడా? మరీ అంత బలహీనుడా అతడు!

మళ్ళీ స్వరూప్ గుర్తుకు వచ్చాడు స్వప్నకి. ఆరాధననిండిన అతడి కళ్ళలో తనని తాకాలన్న కోరిక అప్పుడప్పుడూ కదిలేది! కాని, నిగ్రహంతో తనెప్పుడూ తాకనైనా తాకేవాడు కాదు!

మాధవ్ గదిలోకి వస్తూ వెనుకగా చేతులు పోనిచ్చి తలుపులు చేరవేశాడు.

బిత్తరపోయినట్టుగా చూసింది స్వప్న.

అతడు స్వప్న ముఖంలోకి చూస్తూ శాంతంగా ప్రశ్నించాడు. "నీకు స్వరూప్ తెలుసా?"

"..............." స్వప్న కళ్ళు పట్టుబడిన అపరాధిలా క్రిందికి వాలి పోయాయి.

"నువ్వు నిజం చెబుతావని నాకు నమ్మకం నీకతడు తెలుసా?"

"తెలుసు." తడారిన గొంతుతో జవాబిచ్చింది.

"ప్రేమించావా?"

తలూపింది.

"పెళ్ళి చేసుకోవాలనుకొన్నావా?"

"అవును."

అపరాధిని బోనులో నిలబెట్టి ఎదురు పార్టీ లాయర్ ప్రశ్నించినట్టుగా ప్రశ్నలు వేసి తనకు కావలసిన జవాబులు పొందిన మాధవ్ ఇక ఒక్క నిమిషం కూడా ఆగలేదు. ఎలా వచ్చాడో అలాగే వెళ్ళిపోయాడు.

ఏదో ద్వీపం మధ్య ఒంటరిగా చిక్కుబడినట్టుగా, చుట్టూ సముద్రం ఘోష పెడుతున్నట్టుగా అనిపించింది స్వప్నకు.


"అదేమిటి? అల్లుడు ఇలా వచ్చి అలా వెళ్ళిపోయాడేమిటి? ఏం మాట్లాడాడు నీతో?" తల్లి వచ్చి అడుగుతూంటే పిచ్చిచూపులు చూసింది స్వప్న.

"గుడ్లు వెళ్ళబెట్టి చూస్తావేమిటే? మాధవ్ ఏం మాట్లాడాడు?"

"నా ట్రాన్స్‌ఫర్ గురించి మాట్లాడాడు."

దీని తెలుపుచేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి:

# సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు







ప్రతిసారీ క్రమం తప్పకుండా సూపర్ రిన్ వాడి మీ బట్టలు మరింత తెల్లగా ఎలా అవుతాయో చూడండి. మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే ఎంతో తెల్లగా ఉతుకుతుంది సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో ఉంది ఉత్తమమైన తెలుపుచేసే శక్తి. దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి.




**మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే మరింత తెలుపు చేసే శక్తి**

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన. లింటాస్—RIN. 34-1710 TL (RR)

"ఇలా వచ్చి అలా వెళ్ళిపోయా డేమే ?"

"నాకేం తెలుసు ?" లోపల భయం గానే ఉంది. ఈ నిజం తను దాచినా మాధవ్ ఎందుకు దాస్తాడు ? దాచాల్సిన అవసరం అతడికేమిటి ? ఇవాళో రేపో ఈ నిజం భళ్ళున బద్దలై తీరుతుంది !

కులం తక్కువవాడిని చేసుకొంటా నంటే దూలానికి ఉరేసుకు చస్తానన్న తండ్రి, నూతిలో దూకి చస్తానన్న తల్లి అప్పుడేం చేస్తారో ?

అసలు మాధవ్ ఏం నిర్ణయించు కొన్నట్టు ?

పరీక్షాధికారిలా ప్రశ్నలు మాత్రమే వేశాడు ! ఫలితం ఏమిటో చెప్పకుండానే వెళ్ళిపోయాడు ! అసలీ సంగతి మాధవ్‌కి ఎలా తెలిసింది ?

మాధవ్ వచ్చివెళ్ళిన మూడోరోజు అతడినుండి జాబు వచ్చింది.

"స్వప్నా !

నిజం మభ్యపరచకుండా చెప్పి నందుకు నీకు నా ధన్యవాదాలు.

నా భార్యవు నువ్వని తెలియని స్వరూప్ తన భగ్నప్రణయం గురించి చెప్పి ఒక ముప్పునుండి నన్ను తప్పించాడు. అతనికీ ధన్యవాదాలు !

ఎంత సహనవంతుడైనా భగ్న ప్రేమికతో సంసారం చేయడమనేది మగవాడికి నరకసదృశం కదా ? త్వరలో నీకు నానుండి విడాకులందేలా ప్రయత్నిస్తాను-మాధవ్."

స్వప్న ముఖం రక్తం చుక్క లేకుండా పాలిపోయింది. ఏ పరువు మర్యాదలకోసం తన ప్రేమను త్రొక్కిపెట్టుకొందో ఆ పరువు మర్యాదలు నిలువనేలేదు. ఇలా పెళ్ళికావడం అలా విడాకులు తీసుకోవడమా ?

ఉహుఁ. అలా జరగకూడదు.

మాధవ్‌ని కలుసుకొని అతడి నిర్ణయం మార్చుకొమ్మని ప్రార్థించాలి. ఒక అవకాశం తనకిచ్చి చూడమని అర్థించాలి. స్వరూప్‌తో తను స్నేహం చేయడం నిజమే అయినా ఇప్పుడు తన సంసారంలో అతడి ఛాయలు పడనివ్వ నని హామీ ఇవ్వాలి !

శీనయ్య కోడలి ట్రాన్స్‌ఫర్ కోసం గట్టి ప్రయత్నం చేయడంతో, స్వప్నకి ఆర్డర్స్ తొందరగానే అందాయి.


ఆ రోజు అత్తగారింటి మెట్లు ఎక్కుతూ, 'ఈ ఇంటికి రావడం ఇదే ఆఖరిసారి అవుతుందేమో' అనుకొంది స్వప్న దిగులుగా.

"రా, స్వప్నా !" ఆప్యాయంగా ఆహ్వానించింది అత్తగారు. వంటింట్లో పీటవేసి, హడావిడిగా టీకి నీళ్ళు పెట్టింది. "ఆరోగ్యం బాగుందా ? ముఖం వాడిపోయింది ఈ మధ్య చాలా చిక్కావమ్మా !"

"బాగానే ఉన్నాను, అత్తయ్యా !"

శీనయ్య వంటింటి దగ్గరికి వచ్చి,

# 3 నెలలు వచ్చిన తర్వాత, పాలు మాత్రం యిస్తే చాలదు



డాక్టర్లు సిఫార్సు చేస్తారు



## ఫారెక్స్®

మీ పాపాయికి
ఆదర్శవంతమైన ఘన ఆహారం

**డాక్టర్లు ఫారెక్స్ సిఫార్సు చేస్తారు! ఎందువల్ల?**

ఎందుకంటే, మీ పాపాయి ఘన ఆహారం తీసుకోవడం ప్రారంభించే సమయంలో అతడి అవసరాలను తీర్చే సంపూర్ణ సంతులిత ఆహారం ఇది. దీనిలో మెదడు, శరీరం పెరుగుదల కోసం తగినన్ని సులభంగా జీర్ణమయ్యే ప్రొటీన్లు, శక్తి కోసం కార్బోహైడ్రేట్లు, గట్టి ఎముకలు, పళ్ల కోసం కాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్ డి ఉన్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా, ఆరోగ్యమైన రక్తం కోసం తగినంత ఐరన్ ఉంది.

3 నెలలప్పుడు పాపాయి జీర్ణకోశం ఇంకా మామూలు ఘన ఆహారాలను తీసుకోలేనంత సున్నితంగా ఉంటుంది. ఫారెక్స్ పాపాయి జీర్ణశక్తికి తగినట్టు ప్రత్యేకంగా తయారుచేయబడింది. సరిగ్గా నమిలి చక్కగా జీర్ణంచేసుకోవడం పాపాయి నేర్చుకోవాలి. ఫారెక్స్ అందుకు తోడ్పడుతుంది.


ఇప్పుడు అదే శ్రేష్ఠమైన ఫారెక్స్ కొత్త 400 గ్రాముల డబ్బాలో వస్తోంది.




**సత్వరమైన, సంపూర్ణమైన పెరుగుదల కోసం పాపాయికి ఆదర్శవంతమైన ఘన ఆహారం**

CASGLF-2-182 TL

ఇప్పుడు మీరు అతని పళ్లను
పిప్పిపళ్లు కాకుండా చెయ్యవచ్చును.



# వాడండి సిగ్నల్ 2

పళ్లను గట్టిపరచి దంత క్షయాన్ని నివారించేందుకు
దీనిలో అత్యంత ప్రభావంగల ఫ్లోరైడ్ ఫార్ములా ఉంది.

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-[illegible]

పంటినొప్పివల్ల కలిగేది కేవలం బాధ మాత్రమే కాదు. దంతక్షయానికి అది సంకేతం కూడా. అశ్రద్ధ చేస్తే దంతక్షయం మరింతగా జరిగి పిప్పి పళ్ళు అయిపోతాయి.




నోటిలో ఊరే ఆమ్లాలు పళ్లలోకి చొచ్చుకుపోయి దంతక్షయాన్ని కలిగించకుండా మామూలు టూత్ పేస్టులు ఆపలేవు.




సిగ్నల్ 2లో అత్యంత ప్రభావంగల ఫ్లోరైడ్ ఫార్ములా ఉంది. అది నోటిలోని ఆమ్లాలు పళ్లలోకి చొచ్చుకుపోయి దంతక్షయం కలిగించకుండా అరికడుతుంది.

**పిప్పి పళ్ళను నిరోధించే టూత్ పేస్ట్**

పరిస్థితి విషమించక ముందే మీ కుటుంబంలో వారంతా వాడండి సిగ్నల్ 2—దంతక్షయాన్ని నిరోధించడంలో నిరూపించబడిన టూత్ పేస్ట్. దీనిలోని ప్రత్యేకమైన ఫ్లోరైడ్ ఫార్ములా పళ్ళతో కలిసి వాటిని గట్టిపరుస్తుంది, పళ్ళకు హాని కలిగించే నోటి ఆమ్లాలను నిరోధించేందుకు మరింత శక్తి నిస్తుంది—పిప్పి పళ్ళు కాకుండా కాపాడుతుంది. దంతక్షయాన్ని అరికట్టడంలో దీనికి మించిన టూత్ పేస్ట్ లేదు. మేం చెప్పిందే మీరు నమ్మఖ్ఖర్లేదు. మీ దంత వైద్యుని కూడా అడగండి.




**ఫ్లోరైడ్‌తో**

# సిగ్నల్ 2

**కుటుంబంలో వారికి పిప్పి పళ్ళు రాకుండా నిరోధిస్తుంది.**



లింటాస్_SG2, 18-1710 TL

"ఎప్పుడు రిలీవ్ అవుతున్నావమ్మా?" అని అడిగాడు.

"రేపే రిలీవ్ అవుతున్నాను మామయ్యా! ఎల్లుండి ఫస్ట్ బస్‌కి సిటీకి వెళ్ళాలనుకుంటున్నాను. బస్‌స్టాండ్‌కి రమ్మని మీ అబ్బాయికి టెలిగ్రాం ఇవ్వండి!"

"ఇంకా వాడు ఇల్లు తీసుకొన్నాడో లేదో?"

"ప్రస్తుతం ఉండడానికి ఒక రూమంటూ ఉందికదా? ఇద్దరం కలిసి ఇంటికోసం వెదుక్కుంటాం."

"రేపటితో మూఢమి కూడా వెళ్ళిపోతుంది. మా చేతుల మీదుగా ఆ ముచ్చట జరిపిస్తే బాగుండేది! ఈ కాలం పిల్లలకి మా సరదా నచ్చదు!" అర్థవంతంగా నవ్వింది అత్తగారు.

7

బస్సు దిగి ఆత్రుతగా అటు ఇటు కలయజూసింది స్వప్న.

మాధవ్ వచ్చాడా, లేదా? రాకపోతే రాకపోతే.... తన ప్రయత్నం మొదట్లోనే విఫలమైందనుకోవాలి! తన మొండిధైర్యం తనని వెక్కిరించిందనుకోవాలి!

కాని, మాధవ్ వచ్చాడు.

పాసింది ... ... తెల్ల పాంట్ ... చేతులు దూ...కొని సీరియస్‌గా నిలబడి ఉన్నాడు.

స్వప్న కళ్ళలో ఆనందం ఒక్క క్షణం తారట్లాడి పోయింది. గబగబా మాధవ్‌ని సమీపించింది. "వచ్చారా?" అంది మందహాసంతో.

"ఊఁ." సీరియస్‌గానే మూలిగాడు. "నాన్నచేత నాకు టెలిగ్రాం ఎందుకు ఇప్పించావ్?"

"నేను వస్తున్నాను కాబట్టి!" స్వప్న నవ్వడానికి ప్రయత్నించింది.

"నా ఉత్తరం అందలేదా!"

"ఏ ఉత్తరం?"

"అబద్ధాలాడకు. త్వరలో నీకు విడాకులందేలా చేస్తానని...."

"నా చేతికి విడాకులందడానికి కనీసం ఏడాది పడుతుంది. ఈలోగా మనం కలిసి ఉండవచ్చు కదా?"

"ఏమిటి నీ ప్లాను? నేను అంత చవటనని నీ ఉద్దేశ్యమా?" కోపంగా అడిగాడు మాధవ్.

"ఇక్కడేనా మీరు రభస చేయాల్సింది? ముందు ఇంటికి వెడదాం పదండి!"

స్వప్నే ముందుగా కదిలి బస్‌స్టాండ్ గేటు దాటింది. ఆటో పిలిచి ఎక్కి కూర్చుంది. స్తంభంలా నిలబడి ఇటే చూస్తున్న మాధవ్‌కి చేసైగ చేసింది.

ముఖం కందగడ్డలా చేసుకొని వచ్చి ఆటో ఎక్కాడు మాధవ్. అడ్రస్ చెప్పాడు ఆటోవాడికి స్వప్నకి తగలకుండా మడికట్టుకొన్న బ్రాహ్మడిలా దూరంగా వొదిగి కూర్చున్నాడు మాధవ్.

KETANAM ... VETAPALE




మీ బాబు బట్టలు మురికి చేసుకోవడంలో ఘటికుడా ! ఆ మురికి వదలగొట్టడానికి మీకూ ఘనమైనదే కావాలి మరి. అదే హై పవర్ సర్ఫ్
హై పవర్ సర్ఫ్‌లో ఉంది అతి శక్తివంతమైన ఫార్ములా. దానిలోని హెచ్చు ఉతికే శక్తి మురికినీ, జిడ్డూ మరకల్నీ మటుమాయం చేస్తుంది. బాగా మాసిపోయిన దుస్తుల్ని కూడా తెల్లగా మిలమిల మెరిసేలా చేస్తుంది సర్ఫ్.
సర్ఫ్ రంగు బట్టలకు కూడా మంచిది. వాటిని పరిశుభ్రంగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇంటిల్లిపాది బట్టలకూ ఉతుకులో అదనపు తెల్లదనం, కాంతి ఇస్తుంది సర్ఫ్. సర్ఫ్‌తో మీ బట్టలు ఉతికినప్పుడు దాని మహత్యం ఏమిటో మీకే తెలుస్తుంది, కళ్లను ఆకట్టుకొంటుంది.
అందుకే ఎక్కువమంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.




**ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.**

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన. ఓంటాప్-SU.201-176 ⊤

పగ్గాలువేసి పట్టినట్టుగా ఉన్న కోపం అతడి ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది.

స్వప్న ముఖం తిప్పుకొని అవతలికి చూడసాగింది.

పావుగంటలో మాధవ్ ఉంటున్న రూం ముందు ఆగింది ఆటో. మీటర్ ఛార్జీ చెల్లించి రూం తాళం తీశాడు మాధవ్.

సూట్ కేస్, వైర్ బాగ్ గోడపక్కగా ఉంచి అలసటగా ఈజీ చెయిర్ లో వాలింది స్వప్న.

ఆహ్వానం లేని అతిథిని చూస్తున్నట్టుగా చూస్తున్న మాధవ్ చూపులకు కొంచెం నొచ్చుకుంది. అభిమానాన్ని నొక్కిపట్టి అంది : "స్నానం తరువాత చేస్తాను. ముందు ఒక కప్పు టీ కావాలి."

పనికుర్రాడికి ఫ్లాస్క్ ఇచ్చి పంపాడు మాధవ్.

"నా దగ్గరికి నువ్వు ఏ ఉద్దేశ్యంతో వచ్చినట్టు ?" మళ్ళీ ముఖాముఖి ఎదురొక్కన్నాడు.

"ఉద్యోగస్తులైన భార్యాభర్తలు ఒకేచోట ఉండొచ్చునన్న రూల్ ప్రకారం నా కిక్కడికి ట్రాన్స్ఫర్ అయింది మామగారు చాలా శ్రమపడి చేయించారు. రిలీవ్ అయివచ్చాను. మీ దగ్గరికికాక ఇంకెక్కడికి వెళ్ళాలంటారు ?"

"నా నిర్ణయం తెలిశాక గూడా.... నా దగ్గరికి రావడానికి సిగ్గేయలేదూ !"

"మీ నిర్ణయం ప్రస్తుతానికి సమంజసంగానే ఉండవచ్చు ! నా సాహచర్యం మీ నిర్ణయాన్ని అసమంజసమని నిరూపిస్తే ?"

మాధవ్ పరుషంగా, "ఆ అవకాశం నీకు నేను ఇవ్వగలననే అనుకుంటున్నావా ?" అన్నాడు.

"ఇచ్చిచూస్తే తప్పేముంది ?"

"నీ ఉనికి నేను ఒక్కక్షణం కూడా సహించలేను !"

"సహించకపోతే ఎక్కడికి వెళ్ళాలంటారు?" సహనం కూడదీసుకుంటూ అడిగింది స్వప్న.

"నాకంటే ముఖ్యుడే ఉన్నాడు. కావాలంటే అడ్రస్ ఇస్తాను. వెళ్ళొచ్చు!"

"ఎవరా ముఖ్యుడు?"

"స్వరూప్!" ఒక విధమైన కసితో ఉచ్చరించాడా పేరును.

షాక్ కొట్టినట్టుగా కొద్ది క్షణాలు ప్రమాన్పడిపోయిన స్వప్న, స్వరూప్ ఇక్కడే ఉంటున్నాడా? ఈయనకి అతడెలా తెలుసు? క్లాస్‌మేట్సేమో !

ఉక్రోషంతో తలెత్తింది. "ఏమిటి మీ ఉద్దేశ్యం? నన్ను అతడి దగ్గరికి పంపించాలనుకొంటున్నారా?"

"పంపించాల్సిన అవసరం నాకేమిటి? నిన్నిక్కడ ఆపేవాళ్ళెవరూ లేరని చెప్పడం తప్పు...." (సశేషం)

Printed and Published by A. Chandraseker Rao at 5-9-88, Public Garden Road Hyderabad-500001, for YUVA Publications and Printed at Dolton Press, Public Garden Road, Hyderabad-500 001 Editor: A. SUDHAKARA RAO